విద్యార్థుల ఫీజుల చెల్లింపునకై విద్యాదీవెన కింద రూ.30.31 కోట్లు విడుదల

తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్

జిల్లాలో 43,209 మంది విద్యార్థులకు లబ్ధి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న బి.సి., ఎస్.సి.,ఎస్.టి,ఇ.బి.సి., ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థులకు అక్టోబరు-డిశంబరు త్రైమాసికంకు సంబంధించి ఫీజుల చెల్లింపుకోసం జగనన్న విద్యాదీవెన పథకం కింద ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నిధులు విడుదల చేశారు. కృష్ణా జిల్లాలోని పామర్రులో జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ఫీజుల నిధులు జమ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న విద్యాదీవెన కింద ఆయా విద్యార్థులు, వారి తల్లులకు ఫీజుమొత్తాలకు సంబంధించిన చెక్కును కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు తదితరులు అందజేశారు. జిల్లాలో మొత్తం 43,209 మంది కళాశాల విద్యార్థులు జగనన్న విద్యాదీవెన కింద లబ్ధిపొందుతున్నారని, వీరికి రూ.30,31,38,187(30.31 కోట్లు) జమ అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి యీ సందర్భంగా చెప్పారు. పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే పూర్తిగా వారి పూర్తి ఫీజులు చెల్లిస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వసతులు, సౌకర్యాలను వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా కృషిచేయాలన్నారు. జిల్లాలో 34,992 మంది బి.సి., 3,846 మంది ఎస్.సి, 2,535 మంది ఇ.బి.సి, 915 మంది కాపు, 611 ఎస్.టి., 266 ముస్లిం, 44 క్రిస్టియన్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లా బి.సి.సంక్షేమ అధికారి కె.సందీప్, సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మైనారిటీ సంక్షేమ అధికారి రుద్రపాటి శామ్యూల్ జాన్, సహాయ బి.సి.సంక్షేమ అధికారి యశోధన రావు తదితరులు పాల్గొన్నారు. ...

జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్న విద్యాదీవెన ఫధకంద్వారా జిల్లాలో కళాశాలలలో చదువుతున్న 18,369 ఎస్సి, ఎస్టి, బిసి, ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థులకు 12.32 కోట్లరూపాయలు చెక్కును జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అందజేసారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నుండి ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అక్టోబరు-డిశంబరు2023 త్రైమాసానికి సంబంధించిన జగనన్న విద్యాదీవెన ఫధకంనిధులు 708.68 కోట్లరూపాయలను బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలలోనికి విడుదల చేసారని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి జగనన్న విద్యాదీవెన పథకం నిధుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్తో కలిసిలబ్దిదారులకు నమూనా చెక్కును అందజేసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో కళాశాలలలో చదువుతున్న 18,369 ఎస్సి, ఎస్టి, బిసి, ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థిని, విద్యార్థులకు అక్టోబరు-డిశంబరు2023 త్రైమాసానికి సంబంధించిన ఫీజులు 12,32,71,458 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పార్వతీపురం నియోజగవర్గంలో 5,143 మంది విద్యార్థులకు 3,78,28,449 రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 4,889 మంది విద్యార్థులకు 3,05,76,569 రూపాయలు, పాలకొండ నియోజకవర్గంలో 4,782 మంది విద్యార్థులకు 3,07,68,712 రూపాయలు, సాలూరు నియోజకవర్గంలో 3,555 మంది విద్యార్థులకు 2,40,97,728 రూపాయలు చొప్పున మంజూరు చేసారని తెలిపారు. శాఖలవారీగా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా 11,763 మంది విద్యార్థులకు 8,58,99,702 రూపాయలు, గిరిజన సంక్షేమశాఖ ద్వారా 3,798 మంది విద్యార్థులకు 1,76,12,343 రూపాయలు, సాంఘిక సంక్షేమశాఖ ద్వారా 1,956 మంది విద్యార్థులకు 1,27,06,298 రూపాయలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన 591 మందికి 50,14,897 రూపాయలు, కాపు సంక్షేమం ద్వారా 214 మందికి 17,12,619 రూపాయలు, ముస్లిం మైనారిటీ శాఖద్వారా 38మందికి 2,65,474 రూపాయలు, క్రిస్టియన్ మైనారిటీశాఖ ద్వారా 9మంది విద్యార్థులకు 60,177రూపాయలు ప్రకారం 12,32,71,458 రూపాయలు విడుదల చేసారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.డి. గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో కార్యక్రమానికి సిద్ధం

విశాలాంధ్ర-జామి: 3వ తేదీ, ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్ర మానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వైద్యాధికారి డా. ఆర్.సామ్రాజ్య లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఉదయం బూత్ టీం సభ్యులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జామిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 3344మంది చిన్నారులకు పోలియో చుక్కలు లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. గ్రామాలలో బూత్‌లు, బస్టాండు వద్ద, ప్రత్యేకంగా మొబైలు టీములు చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు సిద్ధం చేసామని అన్నారు. గోడ పత్రికలు, బ్యానర్లు గ్రామాల వారీగా చైతన్యం కొరకు పంపిణీ చేసి, ప్రచారం కల్పించామని తెలిపారు. టీం సభ్యులందరూ సమయపాలన పాటించి, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, శత శాతం లక్ష్యం చేరుకోవాలని అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ, వ్యాక్సిన్ శీతలీకరణము లో ఉండే విధముగా, వ్యాక్సిన్ సామర్ధ్యము పరిశీలించి, పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. టీమ్ సభ్యులు పనిచేయవలసిన విధానము గూర్చి వివరణాత్మకంగా తెలియచేసారు. కార్యక్రమములో ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చే వాలంటీర్ కి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన జొన్నపల్లి భవాని గ్రామంలో వాలంటీర్గా విధులు నిర్వహిస్తుంది. గ్రామ వాలంటీర్ భవాని కుమారుడకు గత కొద్దిరోజుల క్రితం గుండెల్లో కపం పట్టి అనారోగ్యం సంభవింగా ఈ విషయం తెలుసుకున్న స్థానిక నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లక్ష రూపాయలు మంజూరు చేయగా,శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వాలంటీర్ భవానికి లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆయన చేతుల మీదుగా అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు మంజూరు కావడంతో గ్రామ పెద్దలు వాలంటీర్ భవాని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం,మండల జెసిఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, సోంపురం గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, సోంపురం,అరిగి పాలెం ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ(సత్తిబాబు), తొండవరపు వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ తొండవరపు మల్లేశ్వరరావు, తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌కు పి.యం సూర్యఘర్...

విశాలాంధ్ర-భోగాపురం: గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడానికి ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సి.ఎస్.సి జిల్లా మేనేజర్లు కోటి, నాగార్జున లు తెలిపారు. ఈ పథకాన్ని ఫిబ్రవరి 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ ఇస్తారు. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40 శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుంది అన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్లకు ఉచిత విద్యుత్ అందుతుందని, ప్రభుత్వానికి విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని, పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్ల అమరిక ద్వారా నెలకు 300 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, వినియోగదారుడు విద్యుత్ వినియోగించుకోగా మిగిలిన విద్యుత్ను గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉచిత విద్యుత్‌తో పాటు మిగులు విద్యుత్‌వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. సొంత భవనం కలిగిన ఎవరైనా పీఎం సూర్యఘర్ పథకంలో ముందుగా సి.ఎస్.సి సెంటర్ల ద్వారా దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవాలనుకున్నవారు తమ ఇంటి మీద పై స్లాబ్ భాగం ఫోటో తీసి, ప్రస్తుతం ఉన్న విద్యుత్ బిల్లుతో సి.ఎస్.సి కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-కొత్తవలస: వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.5,60,000/- చెక్కులను ఏడుగురు లబ్ధిదారులకు కొత్తవలసలోని క్యాంపు కార్యాలయంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవి, రాష్ట్ర ఫోక్ & కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపీపీ గేదెల శ్రీను, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, గ్రామ సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ పతివాడ

విశాలాంధ్ర-నెల్లిమర్ల రూరల్: వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ వెల్లడించారు. నెల్లిమర్ల మండలం పూతిక పేటలో శుక్రవారం వైస్ ఎంపీపీ సత్యనారాయణచే తాగునీటి బోరుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్లు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి సచివాలయ కన్వీనర్ లెంక గోవింద్, నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, పతివాడ, గోపి, రమణ పాల్గొన్నారు.

అక్రమ మద్యంతో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు



విశాలాంధ్ర-భోగాపురం : అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు భోగాపురం సిఐ రవికుమార్ తెలిపారు. మండలంలో రామచంద్ర పేట గ్రామానికి చెందిన రావి గురుమూర్తి 17 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం రామచంద్ర పేట జంక్షన్ వద్ద పట్టుకోవడం జరిగిందని, అతని వద్ద మద్యం బాటిల్స్ ను సీజ్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనదని పేర్కొన్నారు.

జనసేన లోకి చేరిన వైసీపి యువజన నాయకుడు



విశాలాంధ్ర-పూసపాటిరేగ: పూసపాటిరేగ మండలానికిచెందిన వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు గోవిందపురం రౌతు సురేష్ నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి, కుంటుపడ్డ అభివృద్ధి చూసి, లోకం మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం ముంజెరు పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. లోకం మాధవి సేవాతత్వం, ప్రజా సమస్యలపై ఆవిడ చేసిన పోరాటం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ పార్టీలో చేరినట్లు చెప్పారు.

మేముసిద్ధం ... మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే శంబంగి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రతి కుటుంబాన్ని బూత్ కమిటీ సంప్రదించి వైసిపి ప్రభుత్వంలో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పురపాలక సంఘం పరిధిలో గల బూత్ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎక్కడ లోటుపాట్లు ఉండరాదనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమించామని ప్రతి ఇంటి తోను పార్టీ క్యాడర్ మమేకం అవ్వవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కలిసి మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అంతా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధిని వివరించి మరో నెల 15రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్లు చలికాని మురళీకృష్ణ,గొలగాన రమాదేవి, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన డిఆర్‌డిఎ పిడి కళ్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల విభాగం స్ట్రాంగ్ రూములను విజయనగరం జిల్లా డిఆర్‌డిఎ పిడి ఏ కళ్యాణ చక్రవర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములు ఏర్పాటు పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ ఉప తాసిల్దార్ సత్యనారాయణ వెలుగు ఏపిఎం యు జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నుపై వడ్డీమాఫీ

విశాలాంధ్ర-రాజాం : రాజాం పురపాలక సంఘము పరిధిలోని ఆస్తి పన్ను మరియు ఖాళీ స్థలం పన్ను చెల్లింపుదారులు మీరు చెల్లించవలసిన పన్ను బకాయిలను ఏకమొత్తముగా 2023-2024 ఆర్థిక సంత్సరము వరకు పూర్తిగా చెల్లించినచో వడ్డీ లేకుండా ఆస్థి పన్ను , ఖాళీ స్థలం పన్నులు చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు అవకాశము కల్పించియున్నారు. కావున ఈ సదావకాశం తే:31.03.2024 ది వరకు వర్తిస్తుంది. కనుక రాజాం పట్టణ ప్రజలు మీ యొక్క ఆస్తి పన్నుల, ఖాళీ స్థలం పన్నుల బకాయి మొత్తమును వెంటనే మునిసిపల్ ఆఫీసు కౌంటర్ నందు లేదా సచివాలయము నందు లేదా సి డి ఎం ఏ. ఏపీ గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ ద్వారా చెల్లించి వడ్డీ రాయితీ పొందగలరని కమిషనర్ జే రామప్పలనాయుడు తెలిపారు.

నేడు మంత్రి బొత్స జిల్లా పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం: విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ నేడు జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన శనివారం ఉదయం 9.20 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి, 11 గంటలకు గజపతినగరం మండలం పట్రువాడ గ్రామానికి చేరుకుంటారు. అక్కడ కొత్తగా నిర్మించిన ఆర్ అండ్ బి వంతెనను ప్రారంభిస్తారు. అక్కడినుంచి గంగచోళ్లపెంట చేరుకొని 11.45కి రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. 12.45కి అక్కడినుంచి బయలుదేరి, విజయనగరంలోని తమ నివాసానికి చేరుకుంటారు.

6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-భోగాపురం : ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి 2024-25 విద్యా సంవత్సరం కోసం దరఖాస్తులు ప్రారంభించబడ్డాయని భోగాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు . ఈ సంవత్సరంలో 6 వ తరగతి లో ప్రవేశానికి విద్యార్థులు మార్చ్ 3 నుంచి మార్చ్ 31వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 21న పరీక్ష నిర్వహింపబడుతుందన్నారు. విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం దరఖాస్తులో ఫోటో అతికించి విద్యార్థుల ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, రేషన్ కార్డు ను పాఠశాలకు అందించాలని కోరారు.

సీతంలో ప్రస్తుత సమాజంలో ఉన్న రాజ్యాంగం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ విభాగంలో ప్రస్తుత సమాజంలో వున్న రాజ్యాంగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సంస్థా పకులు డా.బ్రహ్మారెడ్డి వెన్నపూస ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా రాజ్యాంగం అనేది సర్వోత్కృష్ట చట్టం అని పేర్కొన్నారు. భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి రాజ్యాంగం ద్వారానే వచ్చిందని, 1950 జనవరి 26 న రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని తెలియ చేశారు. మనదేశాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి రాజ్యాంగ అమలు ఎంత వరకు దోహద పడుతుందని వివరించారు.ఈ కార్యక్రమం లో సీతం విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, ఇ.సి. ఇ విభాగాధిపతి డాక్టర్ టి. డివిఎ.నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు, జన విజ్ఞాన వేదిక జాతీయ విద్యా కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎ.వి రాజశేఖర్ పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

ఐటిడిఏ పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: ఆడలి వ్యూపాయింట్ టూరిజం పనులను నాణ్యత ప్రమా ణాలతో త్వరితగతిన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శుక్రవారం ఆడలి వ్యూ పాయింట్ వద్ద జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పీవో పరిశీలించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు. పనులను వేగవంతం చేయాలన్నారు. వ్యూ పాయింట్ వద్ద సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఉద్యాన శాఖాధికారికి సూచించారు. విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సంబంధిత విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ సింహాచలం, ఎలక్ట్రికల్ ఈఈ గోపాలకృష్ణ, డిఈ కృష్ణ కుమార్, పీహెచ్ వో గణేష్, ఏఈ నాగభూషన్, విద్యుత్ శాఖ ఏఈ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

విశాలాంధ్ర-గుమలక్ష్మీపురం: పకడ్బందీగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహణ. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఏపీఆర్, పిటిజి, జిజె కాలేజీలలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ఏర్పాటు చేశారు. బెంచీలు, విద్యుత్ సదుపాయం, త్రాగునీరు, ప్రథమ చికిత్స, మరుగుదొడ్లతో పాటు పలు రకాల సౌకర్యాలు కల్పించారు. 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసులు బందోబస్తు, పరీక్షలు జరుగుతున్న గదుల్లో సీసీ కెమెరాల నిర్వహణలో అన్ని పరీక్షలు జరగనున్నాయి. ఒకటో తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభం కాగా, రేపటి నుంచి అనగా రెండవ తేదీ నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు జరగబోతున్నాయి.

అడ్డాపుశిలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటా సర్వే

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం శ్రీ సాయి రాం డిగ్రీ కళాశాల (ఆంధ్ర యూనివర్సిటీ) ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) స్పెషల్ ప్రోగ్రాంను పార్వతీపురం మండలం అడ్డాపుశిల గ్రామంలో శుక్రవారం నుండి 07 వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. మొదటిరోజు ఇనాగ్‌రేషన్ లో గ్రామ సర్పంచ్ కె.పోలమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఇంటింటా సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిర్వహించిరి. కళాశాల యాజమాన్య సభ్యులు పెంట అప్పారావు, ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. దేవి, తిరుపతిరావు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర:-సాలూరు రూరల్: వివాదాస్పద ఏఓబి సరిహద్దులో ఏర్పాటు చేసిన నేరేళ్లవలస పోలింగ్ కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు.ముందుగా సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ఎన్నికలు సమీపిస్తున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేశారు.అనంతరం సాలూరు రూరల్ సిఐ బాలకృష్ణ, కొఠియా సిఐ నారాయణ రావులతో కలసి నేరేళ్లవలస పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా జరిపేందుకు అన్నిచర్యలు తీసుకోవాలని సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు సాలూరు రూరల్ ఎస్ఐ వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియో ఏర్పాట్లపై డిఎంఓ డా. జగన్ మోహనరావు పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం: పల్స్‌పోలియో ఏర్పాట్లపై డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు పరిశీలించారు. ఈ మేరకు ఆయన స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పిపి యూనిట్లను శుక్రవారం సందర్శించి ఐదేళ్ళలోపు పిల్లలకు ఈ నెల 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్య క్రమం సంసిద్ధతపై ఆరాతీశారు. ఓరల్ పోలియో వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి ఐఎల్ఆర్ శీతోష్ణ స్థితి రీడింగ్ గమనించారు. డీప్ ఫ్రీజర్ లో ఐస్‌ప్యాక్‌లు, వాటి అమరిక ఇన్వర్టర్, బ్యాటరీ పనితీరును పరిశీలించారు. వైద్యా రోగ్య శాఖ పంపిణీ చేసిన బ్యానర్లు, పోస్టర్లను నిర్దేశించిన ప్రదేశాల్లో, కార్యాల యాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, జనసమూహ ప్రదేశాల్లో ప్రదర్శిం చాలన్నారు. మీడియా, మైకుల ద్వారా ప్రచారం చేయాలన్నారు. వారి పరిధిలో ఉండే ఐదేళ్ళలోపు పిల్లలందరికీ ఈ ఆదివారం పోలియో చుక్కలు వేయాలన్నారు. తాత్కాలిక, సంచార జీవనం గడిపేవారు, ఇటుక బట్టీ నిర్వాసితులు మొదలగు వారిపై దృష్టిసారించించి అక్కడి పిల్లలకు వేయాలన్నారు. సంబంధిత శాఖలతో సమన్వయం ఉండాలన్నారు. ల్యాబ్‌లో జ్వర నిర్ధారణ కిట్లు, పరీక్షల వివరాలు, వాటి నివేదికలు పరిశీలించారు.

షాజహాన్ షేక్ ను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పశ్చిమ బెంగాల్ లోని సందేశ్ ఖాళీ లో లైంగిక దౌర్జన్యాలు, భూ కబ్జాలకు పాల్పడి ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాజహాన్ షేక్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణ ప్రధాన కూడలి వద్ద బిజెపి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పశ్చిమబెంగాల్ లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఈ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సొండి. సంజీవ్ మాస్టర్ తో పాటు మూడు మండలాల, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

టి.జి రోడ్ మరమ్మతు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురుపాం: టి.జి రోడ్డు లో కురుపాం నుంచి మండ వరకు సిఎంతో నిధులు తో మంజూరైన బి.టి రహదారి మరమ్మతు పనులు ను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ పన్నెండు కిలోమీటర్ల రహదారి మరమ్మత్తు పనులు కోసం సిఎం ఓ నిధులు 3కోట్ల90లక్షలరూపాయిలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేశారని అన్నారు.నాణ్యతాప్రమాణాలతో మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులు ను సూచించారు.

ఏకలవ్య పాఠశాల పనులు పరిశీలన

పన్నెండు కోట్ల రూపాయలు తో కురుపాం లో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవనం సముదాయం ను ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి గురువారం ఉదయం పరిశీలించారు.మార్చి 5న ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర చే ప్రారంభించనున్నారు.ముందస్తుగా పనులు ఏమేరకు పూర్తి చేసారో పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ జి సుజాత, సర్పంచ్ జి సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీ సభ్యులు స్వామి, బంగారు నాయుడు, సంతోషి, వైసీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, అంధవరపు కోటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కెవి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు, ఓటరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొనుటకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు, ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులను నియమించడం తో పాటు జిల్లా కంట్రోల్ రూమ్ లు, సోషల్ మీడియా సెల్ లు మరియు ఫిర్యాధులు, నివేదికల నిర్వహణ వ్యవస్థల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పోలింగు సిబ్బందికి శిక్షణా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ సమీక్షా సమావేశంలో ఓటరు గుర్తింపు కార్డుల ముద్రణ - పంపిణీ, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం, ఫిర్యాదులు మరియు ప్రతికూల వార్తలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన తదితర అంశాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు అవసరమైన కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఫారం 7, 8 లపై అభ్యంతరాలను సేకరిస్తున్నామన్నారు. వీడియో, ఫోటో గ్రాఫర్ ల నియమాలకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎన్ఫోర్స్‌మెంట్ ఏజన్సిలను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి కల్పనాకుమారి, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి.వి.రమణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

విద్యార్థుల ఆరోగ్యం పట్ల అలసత్వం వద్దు

డిప్యూటీ సిఎం రాజన్నదొర



విశాలాంధ్ర-సాలూరు రూరల్: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖా మంత్రి అయిన పీడిక రాజన్నదొర అన్నారు.శుక్రవారం మండలంలో కొత్తవలస గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో వంటశాల మరియు భోజనశాల పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయిని సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో ఆయన మాట్లాడారు.ముందుగా విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తుందన్నారు.చిన్నపాటి జ్వరానికి మీ స్వగ్రామాలకు వెళ్లవద్దని విద్యార్థులకు సూచించారు.మారుమూల గ్రామాలలో సకాలంలో వైద్యం అందడం సాధ్యం కాదన్నారు.అందుచేత అనారోగ్యం కలిగినప్పుడు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు తెలియజేస్తే సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు పెద్దాసుపత్రి కి తీసుకువెళ్తారన్నారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్యం పట్ల అలసత్వం వహించవద్దని అన్నారు.విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదులు మరియు కిచెన్,డైనింగ్ హాలు నిర్మాణం కొరకు 2.75 కోట్ల రూపాయలు మంజూరు చేయించడంతో శుక్రవారం శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులందరికీ మామ అని అన్నారు.మీ మామ ప్రతీ తల్లి అకౌంట్‌లో అమ్మ ఒడి పథకం పేరుతో ప్రతీ ఏటా వేస్తున్నారన్నారు.రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు.మీరంతా చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ వైకాపా నాయకులు దండి.శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్ మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఓటుహక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

బలిజిపేట ఎంఈఓ సామల సింహాచలం

విశాలాంధ్ర-బలిజిపేట: ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకునేలా విద్యార్థులు ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. శుక్రవారం బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓట్ ఫర్ ఎ బెటర్ ఇండియా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు ఓట్ ఫర్ బెటర్ ఇండియా అనే అక్షరాల ఆకారంలో కూర్చొనడం ఎంతగానో ఆకర్షించింది. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు వినియోగం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులను, బంధువులను ఓటు హక్కు విలువని తెలియజేసి ఓటును వినియోగించు కునేలా చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు రత్నకుమారి, రమేష్, హెచ్ఎం పి జయ ప్రసాద్, శ్రీనివాసరావు, బొత్స గణేష్, అజయ్ ప్రసాద్, విజయలక్ష్మి, మోహన్, పరశురాం, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులూ మమ్మల్ని ఆదుకోరూ...

- రైతుబజార్ గేటు ఎదురుగానే వ్యాపారాలు
- అద్దె కడుతున్న వాళ్ళం మేమలా బతకాలి
- రైతు బజారు వ్యాపారులు

విశాలాంధ్ర-రాజాం: రాజాం బస్టాండ్ ఆవరణలో రెండు సంవత్సరాల క్రితం రైతులకు, ప్రజలకు మంచిచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతుబజార్ ఏర్పాటు చేశారు. ఈ బజారు లో మొత్తం మూడు వరుసలలో 47 షాపులు ఉండగా ముందు వరసలో 22 షాపులలో మాత్రమే అద్దెలు చెల్లిస్తు వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారు. మిగతా షాపులు అన్ని ఖాళీగా ఉంటున్నాయి. ఈ 22 షాపుల వాళ్ళు కూడా గత ఏడాదిలో చెల్లించిన అద్దెలో సగం అద్దె మాత్రమే ప్రస్తుతం చెల్లిస్తున్నారు. దానికి కారణం వ్యాపారాలు లేక పోవడమేనని చెబుతున్నారు. రాజాం పెద్ద పట్టణం కావడంతో పరిసర ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న పంట ఆకుకూరలు, కూరగాయలు ఇతరత్రా పండించిన పంటలు అన్ని రాజాంలో అమ్మేందుకు తీసుకురావడంతో రైతుబజార్ ఎదురుగా, బస్టాండ్ ఆవరణలో ఖాళీ స్థలం ఎక్కువగా ఉండడంతో వ్యానులు, లగేజీ ఆటోలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, తోపుడు రిక్షాలతో ఆ ప్రాంతం మొత్తం రైతుబజార్ గేటుకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో రోడ్డుకు అడ్డంగా వ్యాపారాలు చేస్తున్నారు. రాజాం పట్టణ పరిసర ప్రాంతాల నుండి కొనుగోలు దారులు వచ్చి రైతుబజార్ బయట వ్యాపారాలు జరుగుతుండడంతో అక్కడి నుండే కొనుగోలు దారులు ఖరీదు చేసుకొని వెళ్ళిపోతున్నారు. రైతు బజారు లోపల దుకాణదారులు తక్కువ లాభానికి అమ్మినా సరే కొనుగోలుదారులు లోపలకి వెళ్లి కొనడానికి ఇష్టపడట్లేదు. ఎందుకంటే రోడ్డుకు అడ్డంగా వీళ్ళు వ్యాపారాలు చేస్తుండడంతో లోపలికి వెళ్లే దారి లేక సగం ఇబ్బంది పడుతు రేటు ఎక్కువైనా సరే ఈ రోడ్లమీద కొనుక్కొని వెళ్ళిపోతున్నారు. దుకాణ దారులు మాట్లాడుతూ ఎంతో ఆశతో బతుకుతెరువు కోసం మేము షాపులకి అద్దెకి తీసుకున్నాం. కొంతమంది రోడ్ల మీద వ్యాపారాలు చేస్తే మేము ఎలా బతకాలి మా పొట్టలు కొడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మీద వ్యాపారాలు కాకుండా రైతుబజార్ లోనే వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని దుకాణ దారులు వేడుకుంటున్నారు. స్థానికులు మాట్లాడుతూ రైతు బజార్ వద్ద కొనుగోలు చేయుటకు మాకు బజార్ లోపలికి వెళ్లేం దుకు ఉన్న ఒక్క గేటుకి వాహనాలు అడ్డంగా నిలబెట్టి రోడ్డుకు అడ్డంగా వ్యాపా రాలు సాగిస్తున్నారు. పక్కనే రెండో గేటు నిత్యం తాళం వేసి ఉండడంతో ఒక గేటు ద్వారానే వెళ్లి రావాల్సి వస్తుంది అని, రైతు బజార్లో షాపులు చాలా ఖాళీగా ఉన్న, స్థలం ఖాళీగా ఉన్న ఎందుకు బయట వ్యాపారాలు చేస్తున్నారో అర్థం కావట్లేదని స్థానికులు చెబుతున్నారు. ఇతర ఏ రైతు బజారు వద్ద ఇలాంటి ఇబ్బందులు కలగడం లేదు కానీ రాజాంలోనే ఈ పరిస్థితి ఉండడం అధికారుల పర్యవేక్షణ లోపం అని స్థానికులు అంటున్నారు. రైతు బజార్ నిర్వాహకులు వివరణ కోరగా... సమస్య అయితే ఇక్కడ రోజులుగా ఉంది మేము మా సిబ్బందితో మేము గేటు దగ్గర వెళ్లి వారికి చెబుతూ ఉన్నాం చెప్పినా ఒక రెండు రోజులు వింటారు. తర్వాత మళ్లీ అదే పరిస్థితి స్థితి అని నిర్వాహకులు చెబుతున్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

3న జిల్లా వ్యాప్తంగా పల్స్‌పోలియో

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి భాస్కరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 3న జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు చెప్పారు. తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లందరికీ తప్పనిసరిగా పోలియోచుక్కలను వేయించాలని కోరారు. పోలియోవ్యాధిని రూపుమాపేందుకు పోలియో చుక్కలు వేయించడమే ఏకైకమార్గమని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు సుమారు 1,98,478 మంది ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలను వేయడానికి 1,182 బూత్‌లను ఏర్పాటు చేస్తున్నామని డిఎంఅండ్‌హెచ్ఓ తెలిపారు. సుమారు 5వేల మంది ఈ కార్యక్రమంలో విధులను నిర్వహించడానికి సిద్ధమయ్యారని, 2,450 బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని 192 మంది సూపర్‌వైజర్లు, 66 మొబైల్ బృందాలు, 20 ట్రాన్సిట్ బృందాలు పర్యవేక్షించ నున్నారని తెలిపారు. జిల్లాలో 56 కోల్డ్ చైన్ పాయింట్లను ఏర్పాటుచేశామని, 3,12,000 డోసులను సిద్ధం చేశామని చెప్పారు. జిల్లాలో 1999లో చివరిసారిగా రెండు పోలియో కేసులు నమోదయ్యాయని, అప్పటినుంచి నేటివరకు ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడానికి కారణం, పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించి ప్రజలు సహకరించడమే కారణమని ఆయన పేర్కొన్నారు. వలస జనాభా, సంచార జాతులు, మురికివాడలు, ఇటుక బట్టీలు, ఇతర మారుమూల ప్రాంతాలపైనా దృష్టిపెట్టి, అక్కడి పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేయించడానికి చర్యలను తీసుకున్నామని తెలిపారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయం నుంచి పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమాల్లో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రాణి, జిల్లా టీకాధికారి డాక్టర్ అచ్చుతకుమారి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లచ్చయ్యపేట పాఠశాలను సందర్శించిన ఐబిబృందం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్య పేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఎస్.సి.ఇ.ఆర్.టి ఐబిబృందం (ఇంటర్నేషనల్ బాక్ లోరియట్ బృందం) శుక్రవారం సందర్శించింది. ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్, మిస్టర్ ఆల్డో (సీనియర్ కరిక్యులమ్ డిజైనర్ మేనేజర్ ఐ.బి) మిస్టర్ మైఖేల్ (అసోషిమెట్ మేనేజర్ అసెస్మెంట్ ఆపరేషన్స్ ఐబి) లతోపాటు జిల్లా అధికారులు పాఠశాలలోని బోధనాభ్యసన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు అభ్యసించే విధానాన్ని విద్యార్థులతోపాటు ప్రక్కనే కూర్చొని తెలుసుకొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని,జగనన్న గోరుముద్దను విద్యార్థులతో పాటు తీసుకొన్నారు. తిన్న తరువాత రుచికరంగా ఉందని కితాబునిచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాల హెచ్ఎంతో బోధనా విధానాలపై చర్చించారు. పిఎస్ హెచ్ఎం కె. శంకరరావు, పాఠశాల సిబ్బంది, డిఈఓ ఆఫీస్ ఎఎస్ఓ, మండల విద్యా శాఖాధికారి సూరిదేముడులు పాల్గొన్నారు.

బక్క నాయుడుపేట ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాల ల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్.సురేష్ కుమార్ శుక్రవారం ఉతర్వులు జారీ చేశారని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదర్శ పాఠశాలలో ఈనెల 3నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని,వచ్చేనెల,ఏప్రిల్ 21న ఉదయం 10నుండి మధ్యాహ్నం 12వరకు బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్ తో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.ఈ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజులు కట్టనవసరం లేదన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ,బీసీ విద్యార్థులు రూ.150లు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 లను మార్చి 2నుంచి మార్చి 31 వరకు నెట్ బ్యాంకింగ్. క్రెడిట్. డెబిట్, కార్డులను ఉపయోగించి పేమెంట్, గేటవే ద్వారా పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు.తద్వారా కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో www.cse.ap.gov.in లేదా https://apms.apcfss.in దరఖాస్తు చేసుకోవాలని ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కు లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు సాధించా లని. వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని, మండల విద్యాశాఖాధికారిని సంప్రదించాలన్నారు.

అన్ని సబ్జెక్టులలో గోల్డ్ మెడల్ చీపురుపల్లి కే తలమానికం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి గ్రామానికి చెందిన కందుల భాస్కరరావు, రజని దంపతలు కుమారుడు దుర్గాప్రసాద్ మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. అన్ని సబ్జెక్టులలో గోల్డ్ మెడల్ సాధించడం చీపురుపల్లి కే తలమానికం అని కొనియాడారు. చీపురుపల్లి వర్తక సంఘం తనని సత్కరించి అతన్ని అభినందించి. జ్ఞాపిక బహుకరించి సన్మానించారు. కార్యక్రమం లో వర్తకసంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెదబాబు గృహప్రవేశానికి హాజరైన మీసాల

విశాలాంధ్ర-మెరకముడిదాం: సోమలింగపురంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరిపూరి రమణ రాజు(పెదబాబు) నూతన గృహప్రవేశానికి మాజీ జడ్పిటిసి, చీపురుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు మీసాల వరహాల నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర-మెరకముడిదాం మండలంలో గర్భాం ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి వి ఎస్ అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని ఆమె తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ఏప్రిల్ 21 న 10 గంటలనుండి 12 గంటల వరకు ఆదర్శ పాఠశాల లోనే పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జాబ్ మేళాలో 112 మంది ఎంపిక

విశాలాంధ్ర -పాలకొండ: పాలకొండలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 112 మంది ఎంపికయ్యారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పాలకొండ నియోజకవర్గం సంబంధించి స్థానిక శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో 13 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్ మేళాకు 386 మంది హాజరుకాగా అందులో 112 మంది వివిధ కంపనీలో ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగం పొందాలని కోరారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కె వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉద్యోగ మేళా నిర్వహించటం సంతోషదాయకం అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు జీతంతో సంబంధం లేకుండా మంచి ఉద్యోగ అనుభవం పొంది ఆ పై అవకాశం అందిపుచ్చుకోవాలని అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు రాబోయే రోజుల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థ మరిన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. జాబ్ మేళలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి యు సాయికుమార్, శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస రావు, శ్రీ సత్య సాయి మేనేజింగ్ డైరెక్టర్ బీ. లక్ష్మి నారాయణ, డీ.వీ. రమణ పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో రైలు పట్టాలపై వాలంటీర్ మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం గున్న తోట వలస సమీపంలో రైల్వే పట్టాలపై పట్టణం సున్నపు వీధికి చెందిన కిలారి నాగరాజు(35) అనుమానస్పద స్థితిలో చెందాడు. స్థానిక ప్రభుత్వ రైల్వే పోలీసులు ప్రమాద సంఘటనకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించేసి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెరిన రైలు ఢీకొని మృతి చెందాడు..? లేదా మృతుకు మరి ఏమైనా కారణాలు ఉన్నాయా ..? కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు నాగరాజు గొల్లపల్లిలో సచివాలయ వాలంటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. నాగరాజుకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిన్న రాత్రి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ 75 వేల రూపాయలు పింఛన్ల పంపిణీ కోసం అందజేసినట్లు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శశి తెలిపారు. నాగరాజు మృతి చెందినట్లుగా తల్లి లక్ష్మికి సమాచారం అందించడంతో తల్లి ప్రస్తుతం హైదరాబాదు వెళ్లినట్లు తెలుస్తోంది. మృతుడి తల్లి లక్ష్మి వచ్చిన వెంటనే తల్లి నుండి రైల్వే పోలీసులు ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు నిర్వహిస్తామని స్థానిక విలేకరులకు తెలిపారు.

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కురుపాం: మలేరియా పట్ల అప్రమత్తంగా ఉంటూ జ్వరాలు బారిన పడకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సహాయ మలేరియా అధికారి డి. సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో గల నీలకంఠపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో ఉన్న రోగులకు ఒక్క వివరాలు వారికి అందుతున్న సేవలు గూర్చి వైద్యాధికారి అభినవకుమార్‌ని అడిగి తెలుసు కున్నారు. అనంతరం గంగన్నదొరవలస గ్రామంలో ఫోకల్ స్ప్రే జరిగిన విధానాన్ని నాణ్యతను పరిశీలించారు కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి మోహన్‌రావు, మలేరియా సూపర్‌వైజర్‌లు శ్రీహరిరావు, కేశవ నాయుడు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కురుపాం : మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం చీఫ్ సూపరింటెండెంట్ యస్.ఉషారాణి పరివేక్షణలో ప్రశాంతంగా జరిగాయి మొత్తం 624 మంది విద్యార్థులకు 112 మంది విద్యార్థులు పరీక్షకు గైరాజరయ్యారని ఒకేషనల్ 556 మందికి 107 మంది విద్యార్థులు గైరాజర అవ్వగా జనరల్ 68 మంది విద్యార్థులకు 5 గురు విద్యార్థులు గైరాజరైనట్లు ఆమె తెలిపారు. డిఓలు గా డి.తవిటినాయుడు ,పి.సి.శర్మ లు వ్యవహరించారు.

ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప చికిత్స బృందం సభ్యులు సందర్శన

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప చికిత్స బృందం సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు పొందుతున్న సేవలు, రోజువారి ఓపి, బెడ్ లు పరిశీలించారు. కార్యక్రమంలో కాయకల్ప జిల్లా అధికారి జి నాగభూషణరావు, స్టేట్ కన్సల్టెంట్ జి జగన్ మోహన్, జిల్లా కన్సల్టెంట్ వై శ్యామ్ రీచార్డ్, భద్రగిరి వైద్యులు రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర-పార్వతీపురం: రానున్న లోకసభ, శాసనసభ సాధారణఎన్నికల్లో విభిన్న ప్రతిభావంతులు ఓటుహక్కును వినియోగించుకోవడంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని స్వీప్ నోడల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ లో స్పందన సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమంద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవ గాహన కార్యక్రమం జిల్లా ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారిని కె. కవిత అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో స్వీప్‌నోడల్ ఆఫీసర్ ఏ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఓటును వినియోగించుకోవడం ఓటరు బాధ్యతని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం దివ్యాంగులకు సాక్ష్యం యాప్ను రూపొందించిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకుందని అన్నారు. పోలింగ్ రోజున దివ్యాంగులకు సులభతరంగా ఓటు నమోదుపై ప్రత్యేకమైన ఏర్పాట్ల సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కేంద్ర ఎన్నికల సంఘం దివ్యాంగులలో చైతన్యం కలిగించి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులను గుర్తించి ఇంటి వద్ద నుండి ఓటు వేసే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఓటు నమోదు చేసుకోకుండా ఉన్నవారు ఉంటే ఫారం 6 అలాగే తప్పులను సరి చేసుకోవడానికి ఫారం 8 ను ఉపయోగించుకునే లాగా ఆన్లైన్ ద్వారా ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంధ దివ్యాంగులైన వారికి ఈవీఎంల ద్వారా బ్రెయిలి లిపి ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారిని అధికారిని కె. కవిత ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, 18 సంవత్సరాల దాటిన దివ్యాంగులు అందరూ ఓటరుగా నమోదుకావాలని అన్నారు.ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకులతో బీజేపీ ఎంపీ జీవీఎల్ ఆత్మీయ సమావేశం

వైసీపీ ఎంపీ కన్నా విశాఖ పార్లమెంట్

నియోజకవర్గ సమస్యలపై నాకే పట్టు : జీవీఎల్

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గ కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో జనసేన నాయకులతో బీజేపీ రాజ్యసభ సభ్యులు (ఎంపీ) జీవీఎల్ నరసింహ రావు శుక్రవారం ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ ఈ అయిదేళ్ల కాలంలో శృంగవరపుకోట నియోజకవర్గాన్ని సుమారు పది పదిహేను సార్లు సందర్శించానని, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కన్నా తనకే పూర్తి అవగాహన ఉందన్నారు. ఇటీవల శృంగవరపుకోట రైల్వే స్టేషన్లో కిరండోల్ వెళ్లే జగదల్పూర్ ఎక్స్ప్రెస్ రైలును సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లాడి ఆ రైలును ఇక్కడ ఆపేలా చేశానని, అలాగే పెందుర్తి- బౌడరా రోడ్డును నాల్గు లైన్లుగా విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నానని, అది చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. అలాగే కేంద్ర పథకాలయిన జలజీవన్ మిషన్ ద్వారా గ్రామ, పట్టణాలకు త్రాగు నీరు, సోలార్ విద్యుత్ వెలుగులు అందిస్తున్నామని తెలిపారు. ఇక ఇక్కడి స్థానిక జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని శృంగవరపుకోటలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పిలుపునిచ్చారు. విశాఖ ఎంపీ నియోజకవర్గ పరిధిలో రూ.2.50కోట్లతో మూడువేల ఉపకరణాలు, సుమారు 400 ట్రై సైకిళ్ళు అందించామని వివరించారు.

పొత్తులపై అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం..

రాష్ట్రంలో ఎన్నికల పొత్తుకు సంబంధించి అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పొత్తుపై ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నట్లు లేదు. ఇక తాను పోటీ చేయాలనే నిర్ణయం కూడా అధిష్టానం ఆదేశానుసారమే ఉంటుందని బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీయల్ నరసింహారావు వివరించారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, కొట్యాడ లోకాభి రామకోటి, సుంకర అప్పారావు, గొరపల్లి రవికుమార్, ముదునూరు వర్మరాజు, రాయవరపు లక్ష్మీ, మోపాడ చిన్ని, తాంద్రంగి చంటి, వై.దేముడు, పెంటపల్లి బుజ్జి, సేనాపతి వెంకటేష్, బి.ఎర్నికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని రెండు పరీక్షాకేంద్రాలలో మొదటిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాదారణ కోర్సులలో 104మంది విద్యార్థులకుగాను ఇద్దరు అబ్సెంట్ కాగా, 102మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ దాసరి త్రినాథ్ తెలిపారు.వృత్తివిద్యా కోర్సుల పరీక్షలకు సంబందించి 160మంది విద్యార్థులను కేటాయించగా 128 హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ దాసరి త్రినాథ్ తెలిపారు.మండలంలోని జోగమ్మపేట ప్రతిభకళాశాలలో 157మందికిగాను ఆరుగురు అబ్సెంటు కాగా 151మంది పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ పోల వెంకట నాయుడు తెలిపారు. సుకన్య, ధనలక్ష్మిలు డిపార్టుమెంటు అధికారులుగావ్యవహరిస్తున్నారు. రెండు పరీక్షకేంద్రాలను ఎస్ఐ ఎం రాజేష్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తును నిర్వహించారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షలు

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాల నుండి 224మంది గాను 222 మంది పరీక్ష కేంద్రానికి హాజరయ్యారని, అదేవిధంగా ఏపీ రెసిడెన్షియల్ బాయ్స్ కళాశాల ఐటిడిఏ 273 గాను 268 మంది హాజరయ్యారని, అదేవిధంగా మల్టీ కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్ (సి ఓ ఈ) నందు 68 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్ష ప్రశాంతంగా రాయడం జరిగిందని కళాశాలల ప్రిన్సిపాల్ సూర్యకుమారి, నాగభూషణరావు, శ్రీనివాసరావు తెలిపారు.

రాష్ట్రంలో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు పట్టాభిషేకం చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే..

ఇళ్ల పట్టాల హక్కు పత్రాలు పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు పట్టాభిషేకం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మండలం కొత్తవలస -3 సచివాలయం పరిధిలో నిర్వహించిన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పట్టాల హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బలిఘట్టం సచివాలయం ఆవరణలో బలిఘట్టం 126, ముసిరాం 16, తుమ్మికాపల్లి 10, చినరావుపల్లి 4, కాటకాపల్లి 2, నిమ్మలపాలెం 57మంది చొప్పున లబ్ధిదారులకు పట్టా రిజిస్ట్రేషన్ కన్వేయన్స్ డీడ్ పత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను నయాపైసా అవినీతి లేకుండా అందజేస్తున్న గొప్ప ప్రభుత్వం మనదని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడైనా పేదలకు ఇంటి స్థలాలు అందజేసి చేతులు దులుపుకునే ఈ రోజుల్లో కన్వేయన్స్ డీడ్స్ కూడా అందించి ఆ ఇళ్లపై 10 ఏళ్ల తర్వాత సర్వహక్కులు కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇలాంటి మనసున్న ప్రభుత్వాన్ని మళ్లీ రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కడుబండి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జెడ్పిటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, స్థానిక సర్పంచ్ రామస్వామి, స్థానిక నాయకులు, మండలంలో ఉన్న వివిధ పంచాయితీ సర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

నగర పంచాయతీ కమిషనర్ బాలాజీప్రసాద్

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల నగరపంచాయతీకి చెందిన పన్ను బకాయిదారులు తమ బకాయిలు వెంటనే చెల్లిస్తే వన్ టైమ్ సెటిల్మెంట్ కింద వడ్డీ మాఫీ అవుతుందని ఇంచార్జ్ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ తెలిపారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సచివాలయాల కార్యదర్శులు, నగర పంచాయతీ సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంతో పాటు గతంలోనున్న ఇంటి, ఆస్తి పన్ను బకాయిలకు కూడా వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. నగర పంచాయతీకి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఈ నెలాఖరులోగా పన్నులు చెల్లించాలని సూచించారు. అలాగే ఇప్పటికే పూర్తిస్థాయిలో చెల్లించిన పన్నుదారులకు వచ్చే ఏడాది పన్నులో మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసినట్లు కమిషనర్ తెలిపారు. సమావేశంలో మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ ఐ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పేదలని అప్పుల్లో నెట్టేసిన జగన్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాలి : టీడీపీ-జనసేన పార్టీల ఇన్‌ఛార్జి బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రానున్న 2024 ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని టిడిపి పార్టీ నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా అధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన పిలుపునిచ్చారు.ఏడాదికి 5 లక్షల చొప్పున ఈ నాలుగున్నర సంవత్సరాలలో మొత్తం 25 లక్షల ఇల్లు నిర్మించి ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పిన జగన్ రెడ్డి ఉచితంగా ఇవ్వకపోగా గృహ నిర్మాణం పేరుతో పేదలని అప్పులు పాలు చేశారని ఆరోపించారు.గృహాలు నిర్మించుకోకపోతే పట్టాలు రద్దు చేస్తామని బెదిరించి పేదల చేత అప్పుచేసి ఇల్లు కట్టించే విధంగా చేసి వారికి ఈనాటి వరకు కూడా బిల్లులు చెల్లించక అప్పులు పాలు చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి పదివేల కోట్లు అప్పు తెచ్చారు రెండేళ్లు రుణకాల పరిమితి చెల్లించకపోవడంతో బ్యాంకులు నేరుగా లబ్ధిదారులకే నోటీసులు ఇచ్చే పరిస్థితి తెచ్చి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేయడం జరిగింది. తెచ్చిన అప్పులు ఏమయ్యాయో తెలియదు,నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఈరోజుకు కూడా ఇవ్వలేదని, అన్యాయంగా ఓ టి ఎస్ పేరుతో ఎన్టీఆర్,చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు బలవంతంగా 10వేల నుండి 30వేల వరకు జగన్ రెడ్డి ఇంటింటికి పంపించి వసూలు చేసి పేదప్రజల దగ్గర నుండి దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న కాలంలో 5 ఏళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో 7.76 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2.62 లక్షలు,గతంలో నిర్మాణం ఆగిపోయిన వాటిని తిరిగి నిర్మాణం చేసినవి 2.17 లక్షల ఇళ్ళు మొత్తం కలిపి 12.56 లక్షల గృహాలు నిర్మించారని తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పార్వతీపురం మన్యం జిల్లా సూపరిండెంట్ పోలీస్ వారి ఆదేశాల మేరకు దోనుబాయి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించగా 7గురు వైద్య అధికారులు 350 మందికి వైద్య తనిఖీలు చేసి మందులు పంపిణీ జరిపారు. పాలకొండ డిఎస్పి జీవీ కృష్ణారావు రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు, అదేవిధంగా హాజరైన రోగులకు భోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సిఐ, దోనుబై స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్, సర్పంచ్ వెంకునాయుడు, ఎంపీటీసీ కోటిబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-రాజాం: రాజాం నగర పంచాయతీ పరిధిలోగల నవరత్నాలు పేదలంద రికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా 634 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇల్లు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి దస్తావేజులను అందజేసిన ఏపీ శాసనమండలి ప్రభుత్వవిప్ పాలవలస విక్రాంత్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు,నియోజకవర్గ ఇంచార్జ్ డా.తలే.రాజేష్ .వీరి తో పాటు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, పోట్నూరు లక్ష్మణరావు ,నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ పాలవలస. రాజగోపాల్ , పట్టణ జేసిఎస్ కన్వీనర్ కోయ్యన.సత్యనారాయణ,నగర పంచాయతీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

విశాలాంధ్ర
పేజీ : 3
విజయనగరం
పార్వతీపురం మన్యం
శనివారం 2 మార్చి 2024

పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈనెల 3వ తేదీన నగర వ్యాప్తంగా చేపట్టనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని అన్నారు. పోలియో రహిత సమాజమే ధ్యేయంగా ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా మార్చి 3 తేదీన నగరంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో పిల్లలకు చుక్కల మందులు వేయించాలని చెప్పారు. ఎటువంటి అపోహలకు తావు లేకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. నగరంలో నిర్దేశిత పోలియో కేంద్రాల తో పాటు మొబైల్ పోలియో కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాంప్లెక్స్ తదితర జన సమర్థత ఉన్న ప్రాంతాలలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు పై విషయాన్ని గమనించి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు.

లెండిలో 72-గంటల హ్యాకథాన్ హ్యాక్ట్రియాడ్

విశాలాంధ్ర - డెంకాడ : స్మార్ట్ ఇంటెర్న్స్ సహకారంతో సంస్థ ప్లేసెమెంట్ సెల్ నిర్వహిస్తున్న 72 గంటల హ్యాకథాన్ హాక్ట్రియాడ్ లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించబడింది. ఇందు వివిధ కళా శాలల నుండి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ సురేష్ నర్రా పాల్గొన్నారు. అధునాతన సాంకేతికత కు కావల్సిన అంశాలను నేర్చుకోవడం వల్ల విద్యార్థులు ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన వివిధ రంగాలలో అవకాశాలను పొందగలుగుతారని ఆయన చెప్పారు. 72 గంటల ఛాలెంజ్‌లో పాల్గొనే ఉత్సాహం వార్‌రూమ్ వాతావరణంలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో వారి ఆలోచనలను మరియు పని సంస్కృతిని సిద్ధం చేయడానికి వారికి సహాయపడుతుందని, లెండి మరియు పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ ఆయన చెప్పారు. అకడమిక్ ఇనిషియేటివ్ స్మార్ట్ బ్రిడ్జ్ ఇండియా డైరెక్టర్, యుక్తేష్ చింతమడక ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొని హాక్ ట్రయాడ్ అనేది సృజనాత్మకత, జట్టుకృషిని మరియు నిర్ణీత సమయ వ్యవధిలో వేగవంతమైన సమస్య పరిష్కారాన్ని పెంపొందించే డైనమిక్ ప్లాట్‌ఫారమ్ అని ప్రకటించారు. ఈ హ్యాక్ ట్రయాడ్‌లో 4 డొమైన్‌లు కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఉన్నాయి. ఈ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కమ్ హ్యాకథాన్ విజేతలకు మొత్తం 2 లక్షల బహుమతిని అందిస్తున్నట్లు చెప్పారు. విషయం విజ్ఞాన పరిశోధనల కోసం తరచుగా ఈ సవాళ్లను నిర్వహించడానికి కళాశాల మరియు స్మార్ట్ బ్రిడ్జ్ ఇండియా మధ్య మార్పిడి జరిగింది. సరైన ఎడ్యుకేషన్ ట్రాక్‌తో పాటు ఈ రకమైన సవాళ్లు మరియు పోటీలలో పాల్గొనడం ద్వారా మాత్రమే విద్యార్థులు విజ్ఞానాన్ని మరియు తదుపరి ఉద్యోగ అవకాశాలను పొందేందుకు పుష్కలమైన అవకాశాన్ని పొంద గలరని ప్లేస్‌మెంట్స్ డీన్ జి. ప్రకాష్ బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రామా రెడ్డి పాల్గొని, ప్లేస్‌మెంట్ సెల్ యొక్క ప్రయత్నాన్ని అభినందిస్తూ విద్యార్థుల యొక్క అభిరుచిని తదుపరి స్థాయికి మెరుగుపరచు కోవడంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. సంస్థ వైస్ చైర్మన్ పి. శ్రీనివాస్ రావు, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కోడూరు శివరామ కృష్ణ యువతను ఇన్నోవేషన్ కోసం నడిపించేందుకు తమ కళాశాలను ఎంచుకుని సమయం వెచ్చించి కృషి చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హరిబాబు తమ్మి నేని, ప్రొఫెసర్ కె.వి.నరసింహం, డీన్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ జి. ప్రకాష్ బాబు, అన్ని విభాగాల హెచ్ఓడిలు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, ప్లేస్‌మెంట్ టీమ్ కార్యక్రమ నిర్వహణను చూసుకున్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప చికిత్స బృందం సందర్శన

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం భద్రగిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప చికిత్స బృందం సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు పొందుతున్న సేవలు, రోజువారి ఓపి, బెడ్ లు పరిశీలించారు. అలాగే త్రాగునీరు, మరుగుదొడ్లు వార్డుల పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. ఆహ్లాద కరమైన వాతావరణంలో రోగులకు సేవలు అందించాలని సంబంధిత వైద్యులను సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనాలు నిర్మాణంలో ఇంకా ఉన్నాయని బృందానికి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయకల్ప జిల్లా అధికారి జి.నాగభూషణరావు, స్టేట్ కన్సల్టెంట్ జి జగన్ మోహన్, జిల్లా కన్సల్టెంట్ వై శ్యామ్ రీచార్డ్, భద్రగిరి వైద్యులు రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగంపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈరోజు చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ నాగంపేట గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి మండలం పార్టీ అధ్యక్షుడు ఎంపిపి ప్రతినిధి .ఇప్పిలి అనంతం. విజయనగరం జిల్లా ప్రధాన కార్య దర్శి. జెడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు మాజి జెడ్ పి టీసీ మీసాల వరహాల నాయుడు. విజయనగరం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బెల్లాన వంశీ క్రిష్ణ .రామ లింగాపురం పిఏసియస్ అధ్యక్షుడు పనస అప్పా రావు. ఎంపిటీసీ కొమ్ము చిరంజీవి. రామ ధాసు. తిరుమల. పంచాయతీ నెంబర్లు. గ్రామ పెద్దలు. ఎంపిడిఓ గ్రామ సచివాలయం సిబ్బంది ఆశా వర్కర్లు.వెలుగు సిబ్బంది. పాల్గొన్నారు

మక్కువ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో మక్కువ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ అకస్మాత్తుకంగా విజిట్ చేశారు. ఈ విజిట్లో భాగంగా స్టేషన్లో ఉన్న రికార్డులన్నీ పరిశీలించారు పెండింగ్ ఉన్న కేసులు వివిధ నాటు సార కేసులు వివిధ కారణాంశాలు కేసులు పెండింగ్ అని ఈ కేసు లాంటిది పరిష్కారం వెంటనే చూపించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మక్కువ ఎస్సైనరసింహమూర్తిఆదేశించారు.

30వ డివిజన్‌లో కుళాయి కనెక్షన్ల ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 30వ డివిజన్ ధర్మపురిలో ఏర్పాటుచేసిన కొళాయి కనెక్షన్ల ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. ధర్మపురి చేరుకున్న ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కుళాయిలను లాంఛనంగా ప్రారంభించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు, వైసీపీ నాయకులు కనకల కృష్ణ మాట్లాడుతూ ధర్మపురిలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు నీటికి ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. సమస్య తెలుసుకున్న కోలగట్ల 20 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వాటర్ ట్యాంకును నిర్మించారన్నారు. ఈరోజు కొళాయి కనెక్షన్లను ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. ఎన్నడూ లేనంత అభివృద్ధి తమ డివిజన్లో కోలగట్ల నేతృత్వంలో జరిగిందన్నారు. దీంతో ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోసారి ఆయనను శాసన సభ్యునిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నది తమ అభిప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ డివిజన్ అధ్యక్షుడు పూసర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ట్రాఫిక్ డిఎస్పి ధర్మవరపు విశ్వనాథ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ డిఎస్పి ధర్మవరపు విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ంలో విపరీతమైన రద్దీ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఎక్కడికక్కడ వాహనాలు నిలప రాదన్నారు. కాంప్లెక్స్ వద్ద విపరీతంగా ఆటోలను నిలుపుదల చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికే పలు దపాలు ఆటో యూనియన్ నాయకులతో సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వారు మారకపోతే ఫైన్ లు తప్పమన్నారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల భారీ ప్రమా దాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అందుకే తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వాహనాదారులు అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలకు గురై వాళ్ల కుటుంబాలు రోడ్డు మీద పడే పరి స్థితి ఏర్పడు తుందన్నారు. కళ్యాణం మండపాలు, హెూటల్లో వద్ద వాహనాలు బయట నిలుపుదల చేయకుండా చూసుకోవలసిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. పట్టణంలో పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తే మంచిదన్నారు. రానున్న కాలంలో ఆర్టీవో, మున్సిపల్ సమన్వయంతో పనిచేసి ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. రానున్న కాలంలో తమ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపడం ఆనందదాయకం : ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడం సంతోష దాయకమని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. శుక్రవారం మామిడిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కీ.శే.బొగ్గు.పద్మజ జ్ఞాపకార్థం వారి కుమారుడు సురేష్ బహుమతులను పాఠశాలకు అందించారు. వీటిని ఉపముఖ్యమంత్రి రాజన్నదొర చేతులమీదుగా విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లాడుతూ సైన్స్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తాను రాజకీయాలకు వచ్చిన కొత్తలో బొగ్గు.పద్మజ తనకు మద్దతు తెలిపారన్నారు.అందుకే వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,శంకుస్థాపనల పనిలో ఉన్నప్పటికీ ఆమె 54 వ జయంతి సందర్భంగా ఆమె కుమారుడు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొనాలని వచ్చానన్నారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్‌పర్సన్ రెడ్డి.పద్మావతి, వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్,ఎఎంసి ఛైర్ పర్సన్ దండి.అనంతకుమారి, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ.భరత్ శ్రీనివాస్ వైకాపా సీనియర్ నాయకులు దండి.శ్రీనివాస రావు, సువ్వాడ.రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర - రాజాం : ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర కమిటీ 11వ పిఆర్సి బకాయిల విడుదల 12వ పిఆర్సి మధ్యంతర భృతి 30% మంజూరు, రెండు కొత్త డిఏల ప్రకటన సిపిఎస్ రద్దు తదితర అంశాలు ప్రధాన ఎజెండాగా ఎపిటిఎఫ్ 257 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాజాం ఏపీటీఎఫ్ నాయకులు పాత తాలూకా కేంద్రాలలో ధర్నా చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా రాజాం పాత తాలూకా కేంద్రంలో రాజాం జోనల్ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు మురపాక వెంకటరమణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులలపై నిర్బంధ వైఖరిని విడనాడా లని ఉపాధ్యాయులు యొక్క ఆర్థిక పరమైన అంశాలలో స్పష్టత ఇవ్వాలనికోరారు. లేనియడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నల్లా రవికుమార్, లెంక రామకృష్ణ, ఎందువ సీతం నాయుడు,యలకల భాస్కరరావు సీనియర్ నాయకులు పిల్లా తిరుపతిరావు ఎందువ రామకృష్ణ, బుగత ఉమా, వావిలపల్లి తారకేశ్వరరావు, బేవర శ్రీను, దాసరి మహేష్, మజ్జి పెంటన్నాయుడు పాల్గొన్నారు.

భువనేశ్వరి కలిసిన శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : "నిజం గెలవాలి" పర్యటన ముగించుకొని ఎయిర్ పోర్టుకు బయలుదేరుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని విశాఖపట్నంలో శృంగవరపుకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్నందున నాయకులు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేయించి పోలియో రహిత సమాజం కోసం పాటు పడాలి

విశాలాంధ్ర - సీతానగరం : మార్చి 3న ఆదివారం జరగనున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం ద్వారా పిల్లలకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమా జం కోసం పాటు పడాలని సీతానగరం, పెదంకలం వైద్యులు పావని, రాధాకాంత్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం పల్స్ పోలియో చుక్కల పై అవగాహన, ర్యాలీలను నిర్వహించారు. 0 నుండి 5ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని తెలిపారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించిన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద నున్న నడక మైదానంలో శుక్రవారం స్వచ్ భారత్ కార్య క్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ సలహాదారులు అరికతోట తిరుపతిరావు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం బాగుంటుందనే ఉద్దేశ్యంతో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు, ఈసందర్భంగా నడక మైదానంలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని సభ్యులంతా ఏరివేసి, పిచ్చి మొక్కలను తీసివేసి శుభ్రపరిచారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఆర్.సి.హెచ్.అప్పల నాయుడు, ఉపాధ్యక్షుడు వల్లూరి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ వై. నలమహారాజు,మాజీ కోశాధికారి గోవింద, క్లబ్ సీనియర్ సభ్యులు కోట్ల ఈశ్వరరావు, పైడయ్య,కనపాక నాగరాజు, పెనుమత్స అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో వివిధ టెలికాం సంస్థల ద్వారా మొబైల్ సిగ్నల్స్ అందని మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి టెలికాం సంస్థల ప్రతినిధులను కోరారు. ప్రభుత్వ పరంగా టవర్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు సత్వరమే మంజూరు చేసి సహకరిస్తామన్నారు. ముఖ్యంగా ఎస్.కోట, రామభద్రపురం, గంట్యాడ తదితర మండలాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు మొబైల్ సేవలు అందడం లేదని, యీ ప్రాంతాల్లోని మొబైల్ నెట్‌వర్క్ లేని గ్రామాలకు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని టెలికాం సంస్థలు ముందుకు వచ్చి టవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన టెలికాం ఆపరేటర్లతో కలెక్టర్ శుక్రవారం తన ఛాంబరులో టెలిఫోన్ టవర్ల ఏర్పాటు, వాటికి అనుమతుల మంజూరుపై సమీక్షించారు. రామభద్రపురం మండలం ఎనుబరువు, ఎస్.కోట మండలం పల్లపు దుంగాడ, గంట్యాడ మండలం డి.కె.పర్తి తదితర ప్రాంతాల్లో టెలికాం సిగ్నల్స్ అందడం లేదని, రానున్న ఎన్నికల దృష్ట్యా యీ గ్రామాల్లో వెంటనే టవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మార్చి నెలాఖరులోగా ఎస్.కోట, గంట్యాడ, రామభద్రపురం మండలంలోని గ్రామాల్లో బి.ఎస్.ఎన్.ఎల్., రిలయన్స్ జియో సంస్థల్లో ఏ సంస్థ ద్వారా అవకాశం వుంటే వారితో ఏర్పాటు చేస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. రామభద్రపురం మండలం రావివలస గ్రామం మైదాన ప్రాంతంలో వున్నప్పటికీ ఇక్కడ కూడా మొబైల్ సిగ్నల్స్ రావడం లేదని, అక్కడ ఏ సంస్థ ద్వారా మొబైల్ సేవలు అందించేందుకు అవకాశం వుందో పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, కలెక్టర్ కార్యాలయ ఎన్నికల విభాగం తహశీల్దార్ ప్రభాకరరావు, బి.ఎస్.ఎన్.ఎల్, జియో టెలికాం సంస్థల ప్రతినిధులు, ఫైబర్‌నెట్ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైకో సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి ఇంటికి సాగనంపుదాం : మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - లక్కవరపుకోట : సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పదవి నుంచి ఇంటికి సాగునపుదామని ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన నివాసంలో నియోజకవర్గ స్థాయి ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు సైనికుల పనిచేసి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో ఓట్లేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి తనను ఎస్ కోట నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు రానున్న భవిష్యత్తు కాలంలో ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కి తెలుగుదేశం పార్టీ కోళ్ల కుటుంబం అండదండలుగా నిలుస్తుందని ఎలాంటి అవసరమైన ఆపద వచ్చినా ఆదుకునే విధంగా ముందుంటామని ఆమె అన్నారు మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై విసుగు చెంది ఉన్నారని ఎన్నికలు ఎంత త్వరగా సమీపిస్తే ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలో తాడేపల్లిగూడెంలో జరగబోవు మేము సైతం సిద్ధం భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పాల్గొనబోయే సభకు అత్యధికంగా జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కేబీపి రాంప్రసాద్, ఎస్ కోట వేపాడ, ఎల్ కోట, జామి, కొత్తవలస, మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవులకు రాజకీయాల్లో తగిన గుర్తింపు ఇవ్వాలి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : శుక్రవారం ఓ ప్రైవేట్ హెూటల్లో జరిగిన సమావేశంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం, వైయస్సార్ సిపి పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు యాదవ్ నిర్వహించడమైనది. జిల్లాలో యాదవులు సుమారు మూడు లక్షల 20వేల మంది ఉన్నారని అందులో ఒక విజయనగరం నియోజకవర్గంలోనే 70 వేల మంది యాదవులు ఉన్నారని తెలిపారు. ఇంత జనాభా ఉన్న యాదవ కులానికి జిల్లా స్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని పార్టీ సరియైన గుర్తింపుని ఇవ్వలేదని, తెలిపారు. విశాఖ జిల్లాలో 1ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఉడా చైర్మన్, కార్పొరేషన్ మేయర్, డీసీఎంఎస్ చైర్మన్ తదితర పదవులు ఇచ్చారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్ తదితరు నామినేటెడ్ పదవులు ఇచ్చారని, జిల్లాలో 3,20000, మంది జనాభా ఉన్న ఒక్క ఎమ్మెల్సీ కూడా ఇవ్వకుండా మూడు ఎమ్మెల్సీలను క్షత్రియలకే ఇచ్చారని తెలిపారు. కావున రానున్న ఎన్నికల్లో విజయనగరం నియోజకవర్గనీ బీసీలకు కేటాయించి, యాదవ సామాజిక వర్గానికి చెందిన నాకు (ముద్దాడ మధు యాదవ్) గాని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ బి. కాంతారావు యాదవ్ గాని ఇవ్వాలని ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ కోఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్ రావు కి దరఖాస్తులు ఇచ్చామని తెలిపారు విజయనగరం నియోజకవర్గ అసెంబ్లీ స్థానం యాదవులకు కేటాయించినట్లయితే జిల్లాలో గల అన్ని నియోజకవర్గాల్లో యాదవ ఓట్ బ్యాంకు వైయస్సార్సీపీకి మరలతుందని తెలియజేస్తూ, ఇంతవరకు అన్ని కులాల వారికి గెలవడానికి యాదవులు సహకరించారని ఈసారి విజయనగరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ను యాదవులకు కేటాయించి వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో గుంప అప్పలరాజు తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ మల్లయ్య నాయుడు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు శుక్రవారం పరిశీలించారు. స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలను క్షుణ్ణంగా గమనించారు. రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల,సంగీత కళాశాల, మఠం వీధిలో ఉన్న శ్రమఫల పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ముఖ్యంగా ర్యాంపుల నిర్మాణం సరిగా ఉన్నాయా లేదా, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, నీటి సరఫరా, పరిసర ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను గమనించి లోటుపాట్లను సరిచేయాలని అక్కడున్న అధికారులకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల బాధ్యత వహించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు సంపూర్ణంగా ఉండే విధంగా చూస్తున్నామన్నారు. సమస్యాత్మక,అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించి అధ్యయనం చేశామన్నారు. అంతకుముందు వివిధ ప్రాంతాలలో పారిశుధ్య పనితీరును పరిశీలించారు. రహదారుల పైన చెత్త చదరాలు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి రహదారులపై లేకుండా చూడాలన్నారు. భావన నిర్మాణ వ్యర్థాలు రహదారులపై నిలువ లేకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు.

సూపర్ సిక్స్ పథకాలు పై అవగాహన

విశాలాంధ్ర - గంట్యాడ : మండలంలో పెదమజ్జిపాలెం, మోకాళపాడు గ్రామాలలో మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో కలిసి సూపర్ 6 పథకాల పై అవగాహనా కలిపించి, రాబోయే 2024 ఎన్నికలలో గజపతినగరం తెలుగుదేశం మరియు జ నసేన ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ విజయానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమం లో పెదమజ్జిపాలెం మాజీ సర్పంచ్ రఘుమజ్జి పెంటమనాయుడు, మోకాళపాడు మాజీ సర్పంచ్ రంధి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బందారు సూర్యారావు, పెంట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన సబ్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు

విశాలాంధ్ర - పూసపాటిరేగ : జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన మండలంలో కొన్ని గ్రామాలలో స్థానిక ఎస్సై సన్యాసినాయుడు తన సిబ్బందితో కలిసి పరిశీలించారు . వాటిలో కందివలస లంకలపల్లి పాలెం, గోవిందపురం, బర్నికాం గ్రామాల యొక్క పోలింగ్ స్టేషన్ బిల్డింగులను వాటి కావలసిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తోపాటు,ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోనగూడ బి.టి రహదారి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నుండి గుణుపూర్ వెళ్లే ప్రధాన బీటి రోడ్డు నుంచి మండలంలో గుమ్మ పంచాయతీలో గల కొనగూడ గ్రామానికి ఒక కోటి 20 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులతో మంజూరైన 1.5 కిలో మీటర్లు నూతన బీటి రహదారి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి ప్రజలకు మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని కావున ప్రజలు ఇవన్నీ గమనించి మరోసారి వైసిపి ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ దశాబ్దల కాలం నుండి మా గ్రామానికి బీటీ రహదారి లేక అనేక ఇబ్బందులు పడ్డామని ఎమ్మెల్యే చొరవ తీసుకొని రహదారి మంజూరు చేయించినందుక గ్రామస్తులు అందరం ఆమె కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.గోపాలరావు, ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి.సుజాత , జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు , వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, మండల కన్వీనర్ ఐ. గౌరీ శంకర్, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను సందర్శన చేసిన జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ డాక్టరు దిలీప్ కిరణ్ సందర్శించారు. పార్వతీపురం పట్టణంలోని భాస్కర్ జూనియర్ కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరిక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్లు, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున, ఎవరుగుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్ లను, ఇతర సిబ్బందిని తరుచుగా తనిఖీ చేసి మొబైల్ ఫోన్ లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.